ప్రజాజ్యోతి
శుక్రవారం 10 ఏప్రిల్ 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి



# గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- గ్యాస్ సరఫరా లో అంతరాయం లేకుండా సమన్వయంతో చర్యలు
- అడ్డంకులు తొలగిస్తూ పైపులైన్ పనులను వేగవంతం చేయాలి
- ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందనకు వ్యవస్థ బలోపేతం

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి;**జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్యాస్ సరఫరా అంశంపై

2



# గోదావరి జలాలతో రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ,ఏప్రిల్,9:ప్రజాజ్యోతి** వేములవాడ రూరల్ మండలం లోని ఎదురుగట్ల గ్రామ చెరు వులో గోదావరి జలాలు చేర డంతో గ్రామం పండుగ వాతావ రణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళ కళలాడు

2




# పైవేటు పడేనా

- ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంబులెన్స్ డ్రైవర్ల అరాచకం
- బాధితుని కుటుంబ సభ్యులపై దాడి
- ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం
- రోజురోజుకు రెచ్చిపోతున్న అంబులెన్స్ డ్రైవర్లు
- ఆస్పత్రిలోనే బేరసారాలు

**హుజురాబాద్, ఏప్రిల్ 09, ప్రజా జ్యోతి :**
ఆపద సమయంలో క్షత గాత్రులను వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన అంబులెన్స్ డ్రైవర్లు... గాయపడి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే చాలు మీరు అక్కడ వాలిపోతారు... ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సరిగా చేయరు నాకు తెలిసిన ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి నేను మిమ్మల్ని అక్కడికి తీసుకెళ్తాను అని రోగుల పరిస్థితిని ఆసరాగా చేసుకుని వ్యాపారాలు దర్జాగా కొనసాగిస్తున్నారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు పదేపదే అడుగుతూ విసుగెత్తిస్తున్నారు... గురువారం సాయంత్రం హుజురాబాద్ పట్టణ శివారులో పన్నీరు అశోక్ అనే వ్యక్తి తన బైక్ పై ఉజురాబాద్ కు వస్తుండగా బైక్ పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి.

2

# మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి పది సంవత్సరాలు (10) జైలు శిక్ష

## పిపి,సిబ్బందిని అభినందిం చిన జిల్లా ఎస్పీమహేష్ బి.

**వేములవాడ,ఏప్రిల్,9:ప్రజాజ్యోతి**
మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన (పోక్సో) కేసులో నిందుతుడీకి పది సంవత్సరాలు జైలు,5000/రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ గురువారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

**వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్**

అమ్మాయిను A2) ఎదురుగట్ల అజయ్ s/o ఎల్లయ్య, 27yrs, r/o అంబేద్కర్ నగర్,వేములవాడ అతను A1 అయిన గౌరవేణి నాగరాజు(జువేనైల్ ) కలిసి కిడ్నప్ చేసి బలవంతపు వేధింపులకు పాల్పడగా విక్టీమ్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అప్పటి వేములవాడ

2



## గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జె. అరుణ శ్రీ, డి. వేణు, డిసిపి రాంరెడ్డి* లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్యాస్ సరఫరా సంబంధించి జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఛైర్మన్ గా, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వైస్ ఛైర్మన్ గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కమిటీలో జిల్లా అటవీ అధికారి, ఎన్.హెచ్.ఏ.ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ కమిషనర్, ఐఓసిఎల్ ప్రతినిధి సహా మొత్తం 14 మంది సభ్యులు ఉంటారని తెలిపారు.ఐఓసిఎల్ ఆధ్వర్యంలో జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో గ్యాస్ ప్రాజెక్ట్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప రామగుండంలో 3 సి.ఎన్.జి స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రామగుండం నుంచి కరీంనగర్ వరకు 50 కిలోమీటర్ల పైపులైన్ పనులు ప్రారంభించగా, అందులో 20 కిలోమీటర్లు పూర్తయ్యాయని, మిగిలిన 30 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.గ్యాస్ పైపుల ఏర్పాటుకు అనుమతులలో ఆలస్యం, రోడ్డు మరమ్మత్తు, పని వేళల పరిమితులు వంటి అడ్డంకులను తొలగించి ప్రాజెక్టును వేగవంతం చేయడం కమిటీ ప్రధాన బాధ్యత అని తెలిపారు.గ్యాస్ సరఫరా కు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్, ఈ ఈ ఆర్ అండ్ బి బావ్ సింగ్ , జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, జిల్లా అటవీ శాఖ అధికారి, శివయ్య , జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలతో రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

(మొదటి పేజీ తరువాయి):

తుండగా, గంగమ్మ త ల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వ హించారు.ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీనాయకులుమాట్లాడుతూఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దూర దృష్టి ఉందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందనిపేర్కొన్నారుఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు .సోయినేనీ కరుణాక ర్. గ్రామ సర్పంచ్ కడారి తిరుప తి సంధ్య. అడిక శ్రీనివాసరెడ్డి జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం నేదూరి నరసయ్య పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ వంగపల్లి మల్లేశం గంగారెడ్డి భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రకాష్ రామస్వామి బాలయ్య కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు

# ప్రైవేటు పడేనా

(మొదటి పేజీ తరువాయి)

ఔతనకు ప్రమాదం జరిగిందని స్నేహితులకు సమాచారం ఇవ్వగా మున్నూరు సతీష్, నాగిశెట్టి నిఖిల్ లు క్షతగాత్రుడైన అశోక్ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడే వేచి చూస్తున్న దేశిని నవీన్ అనే అంబులెన్స్ డ్రైవర్ సతీష్, నిఖిల్ వద్దకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సరిగా ఉండదు ప్రైవేట్ కు తీసుకెళ్తాను అని వారిని పదేపదే అడుగుతూ విసిగించారు. మాకు ప్రైవేట్ అంబులెన్స్ వద్దు 108 వాహనంలో తీసుకెళ్తామని చెప్పినప్పటికీ పదే పదే అడగడంతో కోపోద్రిక్తుడైన సతీష్, నిఖిల్ ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏం పని అని ప్రశ్నించడంతో మాట పెరిగి ఇరువురు దాడి చేసుకున్నారు. అనంతరం అంబులెన్స్ డ్రైవర్ దేశిని నవీన్ తన తోటి అంబులెన్స్ డ్రైవర్లతో పాటు స్నేహితులను తీసుకొని వచ్చి రాళ్లతో బాధితుని స్నేహితులపై దాడికి దిగారు. ఈ దాడిలో బాధితుని స్నేహితులకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని పోలీస్ స్టేషన్ తరలించి విచారిస్తున్నారు.

**ప్రభుత్వాసుపత్రిలో అంబులెన్స్ల దందా**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ల దందా కొనసాగుతుందని గతంలో "ఆపద్బాంధవుడా... దోపిడి దారుడా" అనే శీర్షికన వార్త కథనాలకు స్పందించిన అధికారులు కొంతకాలం పాటు ఆసుపత్రికి దూరంగా అంబులెన్స్ లు చెప్పడంతో కొద్ది రోజులు మౌనంగా ఉన్న తిరిగి వారి దందాను కొనసాగించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి చుట్టు పక్కలే అంబులెన్సులు నిలుపుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ప్రైవేట్ కు తరలిస్తున్నారు. రోగుల వద్ద నుండి వేలలో డబ్బులు లాగడమే కాకుండా ప్రైవేట్ ఆస్పత్రులు ఇచ్చే కమిషన్ల కోసం రోగులను మభ్యపెడుతూ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తున్నారు.

**- ప్రభుత్వ ఆసుపత్రి పార్కింగే వీరి అడ్డా**

ఃప్రభుత్వ ఆసుపత్రి పార్కింగ్ స్థలంలోనే వీరు అడ్డాగా ఏర్పాటు చేసుకొని ఆసుపత్రికి 108 వాహనం ద్వారా వచ్చే రోగులను ఈ ఆసుపత్రిలో వైద్యం సరిగా ఉండదని మభ్యపెట్టి ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులను తరలిస్తున్నారు. రోగుల వద్ద నుండి 4000 నుండి 6000 వరకు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులతో ముందే కమిషన్ మాట్లాడుకుని ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన రోగులను ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఎక్స్ రే నుండి మొదలుకొని మందుల వరకు ప్రతిదాల్లో 50 శాతం కమిషన్ వీరికి ఇవ్వాల్సిందే.

**- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

ఆస్పత్రి ప్రహరి గోడ వెంబడే వీరి వాహనాలు పార్కింగ్ చేసుకుని యదేచ్ఛగా దందా కొనసాగిస్తున్న అధికారులు పట్టనట్లు వ్యవహరించడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంబులెన్స్ ల దందాలో ఆస్పత్రి సిబ్బంది హస్తం ఉందా అని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలోనే ఆసుపత్రి ఆవరణలో ఓ ప్రైవేటు అంబులెన్స్ పార్కింగ్ చేసి ఉందని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లపై చర్యలు తీసుకోలేదని పలువురు పేర్కొంటున్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 9 ( ప్రజాజ్యోతి )**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కరీంనగర్‌లోని టీఎన్‌జీఓ భవన్‌లో అర్బన్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా 17 మంది దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటార్ వాహనాలను పంపిణీ చేశారు. అలాగే గ్రోత్ డ్రైవ్‌లో భాగంగా ఆరోగ్యంగా ఉన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ నెల 9 నుంచి 23 వరకు నిర్వహించే పోషణ పక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ప్రతి లబ్ధిదారు వినియోగించుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు అందించడం ద్వారా పారదర్శక



సేవలకు నాంది పలికామని తెలిపారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ పోషణ అభియాన్ యాప్ అమలు సులభతరం, డేటా నమోదు వేగవంతం చేయడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య వివరాలను ఈ ఫోన్లలో నమోదు చేయగలరని వివరించారు.కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు సుమారు రూ.11,650 విలువైన స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.డీడబ్ల్యూఓ సరస్వతి, సీడీపీఓ సబిత, డీఎంహెచ్‌ఓ వెంకట రమణ, సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి పది సంవత్సరాలు (10) జైలు శిక్ష

(మొదటి పేజీ తరువాయి)

డిఎస్పీ వెంకటరమణ దర్యాప్తు అనంతరం నిందితుడి రిమాండ్ చేసిన అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.

**కోర్టు తీర్పు.**

కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, cms కనిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 18 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున *పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్* గారు వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన A2.ఎదురుగట్ల అజయ్ కు పది సంవత్సరాల జైలుతో పాటు 5000/ రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఇట్టి కేసులో A1 అయినటువంటి గౌరవేణి నాగరాజు(జువేనైల్) కావడంతో అతనిపై కేసు జువినల్ కోర్టులో నడుస్తున్నది.సందర్భంగాఎస్పీ మాట్లాడుతూసమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు

ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన విచారణ అధికారి డిఎస్పీ వెంకటరమణ, ప్రస్తుత సి.ఐ వీరప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత సస్పెండ్...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్-09 ప్రజా జ్యోతి;**

రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత ను సస్పెండ్ చేస్తూ *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి నాగ్ల మల్యాల స్వర్ణలత, తనపై అధికారుల పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడినట్లు ఫిర్యాదులు అందాయని. ఈ ప్రవర్తన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యమని ప్రాథమిక విచారణలో తేలిందని, ఉన్నతాధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి సదరు అంగన్‌వాడీ టీచర్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో తెలిపారు .ఈ సస్పెన్షన్ ఆదేశాలు సదరు టీచర్‌పై పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యి, తదుపరి చర్యలు తీసుకునేంత వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, క్రమశిక్షణ తప్పినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి

**వేములవాడ,ఏప్రిల్,9:ప్రజాజ్యోతి** తెలంగాణ లో మున్నూరు కాపు లు ఒక బలమైన సామాజిక వర్గం మున్నూరు కాపు ముఖ్య వృత్తి జీవ నదారం వ్యవసాయం గత 50సం వత్సరం లలో మున్నూరు కాపు లు రాజకీయం గా మొదటి వరుసలో ఉండేవారు గత 10సం వత్సరంల నుండి ఎందుకో వెను క పడిపో యారు ఏ కారణం అ యిన వారికీ గుర్తింపు ఇచ్చి వారి కి కాబినేట్ లో స్థానం ఇవ్వాలి ఎన్నికలు ఎప్పుడు జరిగిన ము న్నూరుకాపులు రెండు అంకెల మంది గెలిచేవారు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ఇటీవలి కాలంలో తక్కువ గెలిపొందారు మున్నూరు కాపు సామాజిక వర్గం నుండి మంత్రి పదవి ఇవ్వాలి అని మున్నూరు కాపు సామాజిక వర్గం బలముగా కోరుచున్నాది గతం లో కూడా మంత్రి వర్గం విస్తరణ లో ఆది శ్రీనివాస్ కు మంత్రి ఇవ్వాలి అని గాంధీ భవన్ కు మున్నూరు కాపు నాయకులు పోయి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



కు వినతి పత్రం ఇవ్వనైనది ప్రభు త్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక స్థానం సంపాదిం చుకున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి బలమైన వాయిస్‌గా, ప్ర తిపక్షాల విమర్శలకు సమర్థంగా ఎదురుదాడి చేసే నేతగా ఆయన నిలుస్తున్నారు. అసెంబ్లీ వేదికగానీ, సీఎల్పీ సమా వేశాలుగానీ ఎక్కడైనా ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను ఆది శ్రీనివాస్ తక్షణమే ఎండగడుతున్నారు. వా స్తవాలను స్పష్టంగా చెప్తూతూ, ప్రతి అంశంపై పూర్తి అవగాహనతో అనర్గళంగా మాట్లాడటం ఆయన ప్రత్యేకతగా మారింది. గాంధీభవన్‌లో మీడియా సమావే శాలు నిర్వహిస్తూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాల ను ఆధారాలతో ఖండిస్తున్నారు. గ్రా మాలలో పర్యటిస్తున్న సమయంలో కూడా అక్కడికక్కడే వీడియో క్లిప్పిం గ్‌లు విడుదల చేసి ప్రతిపక్షాలకు గట్టి కౌంటర్ ఇస్తూ పార్టీకి బలమైన కవచంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభి వృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. మీడియా వేదికగా ప్రభుత్వ పనితీరును ప్రజలకు వి వరించడంతో పాటు, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలకు సాక్ష్యాలతో సమాధానం ఇస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎలాంటి విమర్శలు వచ్చినా, వెంటనే స్పందిస్తూ ఆయనకు బలమైన మద్దతుదారుడిగా నిలుస్తు న్నారు. సీఎం కు అత్యంత సన్నిహి తుడిగా ఉన్న ఆది శ్రీనివాస్ , పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో కీలక పాత్ర పోషిస్తున్నారు. వేములవాడ నియోజకవర్గంలో కూడా ఆది శీనన్న అభివృద్ధి కార్యక్ర మాలను వేగవంతం చేస్తూ కోట్లాది రూపాయలు మంజూరు తెస్తున్నా రు. ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను పరిష్కరించే ప్ర యత్నం చేస్తున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి ప్రాధా న్యం కల్పించే దిశగా కూడా ఆది శీనన్న పేరు ప్రముఖంగా విని పిస్తోంది. బీసీ వర్గాల్లో బలమైన ప్రతినిధిగా ఉన్న ఆది శ్రీనివాస్ మంత్రి పదవి ఇవ్వాలనే చర్చలు జోరుగాసాగుతున్నాయి. పార్టీకి నిస్వార్థంగా సేవలందిస్తూ, ప్రజల మధ్య ఉండే నాయకుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి అందరిని కలుపు కొనిపోయే కాంగ్రెస్ నాయకుడు ఆది శ్రీనివాస్ కు తెలంగాణలో 22 శాతం ఉన్న మున్నూరు కాపులు కోరుకొంటున్నారు

### 2 పాడి గేదెల పెంపకం పథకం దరఖాస్తు

## గడువు ఏప్రిల్ 16 వరకు పొడిగింపు

**కార్యనిర్వహక సంచాలకులు జి. శ్రావణ్ కుమార్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -09 ప్రజా జ్యోతి:**వార్షిక ప్రణాళిక 2025 26 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వహక సంచాలకులుజి. శ్రావణ్ కుమార్* గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్ ,మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, పాడి గేదెల పథకం కోసం కనీసం 10 గుంటల భూమి కలిగి ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు.కావున ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 16 లోపు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వహక సంచాలకులు ఆ ప్రక టనలో తెలిపారు.



## కొత్తపల్లిలోనీటి ఎద్దడికి చర్యలు

- **బోరు మోటర్ సాంక్షన్ చేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**గంభీరావుపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామం లో గురువారం 3 వ వార్డు లో నీటి సమస్య ఉంది అని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీం నగర్ ఎంపీ బండి సంజయ్ కి తెలియజేయగానే వెంటనే స్పందించి బోర్ మోటార్ శాంక్షన్ చేయడం జరిగింది కొత్త పల్లి గ్రామంలో బోర్ వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది వార్డ్ ప్రజలు మాట్లాడు తూ, బోర్ మంజూరు చేసిన ఎంపీ హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. మంజూరి కి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబో యిన గోపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ గ్రామ బీజేపీ నా యకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రావణ్, బాల్ రెడ్డి, మేడ భాస్కర్, గుర్రం రాజు గౌడ్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## NSUI 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

**ఇల్లందకుంట ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండలంలో NSUI 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షులు పసునూటి అన్వేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ, 1971లో దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వంలో స్థాపించబడిన NSUI కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘమని తెలిపారు. విద్యార్థి నాయకులు క్రమశిక్షణతో ఎదగడానికి NSUI ఒక మంచి వేదికగా నిలు స్తుందని పేర్కొన్నారు.ప్రతిపక్షంలో ఉన్నా, అధి కారంలో ఉన్నా NSUI ఎల్లప్పుడూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని తెలిపారు. NSUIలో పనిచేసే ప్రతి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ నుండి ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తాయని చెప్పారు.ఉదాహరణగా NSUI ద్వారా ఎదిగిన మహేష్‌కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించబడటం, అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్, MLC డా. బల్మూర్ వెంకట్ వంటి నాయకులు కూడా వి ద్యార్థి దశలో NSUI ద్వారా ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.వీరందరినీ ఆద ర్శంగా తీసుకుని భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.NSUI నాయకులు ఉమ్మడి సందీప్, మండల యువజన కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు వలసని సుమన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారపెల్లి వంశీ, అలాగే సామ అరుణ్, రమేష్, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా

## వంగా గిరిధర్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 9( ప్రజా జ్యోతి )** ఎల్లారె డ్డిపేట మండల కేంద్రంలో చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వంగా గిరిధర్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నియామకం చేశారు. నియామక పత్రా న్ని తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందజేశారు. వంగా గిరిధర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు .వంగ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా ఎంపిక పట్ల క్రమశిక్షణతో పనిచేస్తానని ఈ సంద ర్భంగా తెలిపారు.



### ఎల్లారెడ్డిపేట లో కెసిఆర్ కప్ క్రికెట్

## టోర్నమెంట్ ప్రారంభం

- **బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 9( ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం ఉదయం కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో 13 జట్లు పాల్గొన్నాయి .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు

## నాణ్యమైన విద్యుత్ ను అందించడమే ప్రజా బాట లక్ష్యం

**చిగురు మామిడి/ఏప్రిల్ 9 , ప్రజా జ్యోతి:**నాణ్యమైన విద్యుత్ ను అం దించడమే ప్రజా బాట కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఇ .వి. గంగాధర్ అన్నారు.చిగురుమామిడి మండలం లోని ఇందుర్తి సెక్షన్ లోని సుందరగిరి



గ్రామంలో ప్రజాబాట భాగంగా పలు విద్యుత్ నియంత్రికలు, స్తంభాలను వారు పరిశీలించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గ్రామాలో ప్రతి మంగళ, గురు, శనివారాల్లో తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్య టించి విద్యుత్ సమస్యలను తెలుసు కుంటున్నారని అన్నారు. అనంతరం ముస్తాపూర్ సబ్ డివిజన్లోని ఇందుర్తి సెక్షన్ లో గల కొండాపూర్ గ్రామంలో ఆర్ అండ్ బి ఈ ఈ తో కలిసి రోడ్డు విస్తరణ పనులను ఎస్ ఈ తనిఖీలు చేశారు. ఏడీఈ నరేందర్, ఏఈ అన్వేష్, సర్పంచ్ శిరీష,పాల్గొన్నారు.

# గులాబీ గూటికి జీవన్ రెడ్డి?

- మాజీ మంత్రి నివాసానికి కేటీఆర్..
- పార్టీలోకి సాదర ఆహ్వానం!
- జగిత్యాల రాజకీయాల్లో పెను సంచలనం...
- కెసీఆర్ ను కలిశాక నిర్ణయం చెబుతా: జీవన్ రెడ్డి...



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంపై గత కొన్ని రోజులుగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా కలిసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ భేటీతో ఉత్తర తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. జగిత్యాలకు చేరుకున్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. దరూర్ నుంచి జీవన్ రెడ్డి నివాసం వరకు వేలాది మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు "సీఎం సీఎం" అంటూ చేసిన నినాదాలతో జగిత్యాల పట్టణం మారుమోగింది. జీవన్ రెడ్డి నివాసంలో కేటీఆర్ సుమారు గంట సేపు భేటీ అయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, జిల్లా అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై వీరి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ "2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారని , కానీ జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడని కాంగ్రెస్ లోనే కొనసాగారని చెప్పారు. కేసీఆర్ సూచన మేరకు జీవన్ రెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించామన్నారు. జీవన్‌రెడ్డికి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది, కేసీఆర్‌తో ఆయనకు నాలుగు దశాబ్దాల పరిచయం, స్నేహం ఉందన్నారు. కేసీఆర్ తొలిసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. అప్పుడు ముందుగా జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వాలని కేసీఆర్ సూచించారు. బోర్నపల్లికి ఒక బ్రిడ్జి కావాలని జీవన్ రెడ్డి నాడు కేసీఆర్ కోరారు. వారి మీదున్న గౌరవంతో రూ. 75 కోట్ల బ్రిడ్జిని కేసీఆర్ వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు చాలా ప్రయత్నించారని అన్నారు.

కేసీఆర్ ను కలిశాక నిర్ణయం చెబుతా: జీవన్ రెడ్డి..తన ఇంటికి ఆహ్వానించేందుకు బీఆర్ఎస్ నేతలంతా కేటిఆర్ తో వచ్చారని, కేసీఆర్‌ను కలిసి తర్వాత తన నిర్ణయం చెబుతానని జీవన్ రెడ్డి అన్నారు.జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు,కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ ఎమ్మెల్యేలు సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ కేడీసీసీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు,తుల ఉమ,దావా వసంత తదితరులు పాల్గొన్నారు.



## దళిత సంఘాల ప్రవేశం, అధికారుల ప్రత్యేక చొరవ ,

**ఎండపల్లి, ఏప్రిల్ 09, ప్రజా జ్యోతి,:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి బుధవారం నెలకొన్న వివాదం దళిత సంఘ నాయకుల ప్రవేశం, అధికారుల ప్రత్యేక చొరవతో గ్రామ సర్పంచ్ కృషితో సద్దుమణిగింది. వివాద నేపథ్యం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో గ్రామపంచాయతీ ప్రాంగణం వద్ద బుధవారం రోజున గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కొరకు పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి,పనులు ప్రారంభించడంతో వివాదం మొదలైంది. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న సమయంలో, సమీపంలో ఉన్న కొంత మంది అగ్రవర్ణాల ప్రోద్బలంతో సమీప స్థానికుడు విగ్రహం ఏర్పాటు చేయబోయే భూమి తమదని,తీవ్రంగా వ్యతిరేకించడంతో వివాస్పదమైంది,విషయం తెలుసుకున్న గురువారం రోజున దళిత సంఘాలు నిరసనకు సిద్ధమవుతున్న తరుణంలో మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీవో కృపాకర్,ఎస్సై పి ఉదయ్ కుమార్, అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, చొరవ తీసుకొని, విగ్రహం ఏర్పాటు చేయబోయే స్థలం ప్రభుత్వ (అబాది) భూమి అని, నిర్ణయించి, విగ్రహం ఏర్పాటుకు సుగమం చేశారు, వ్యతిరేకించిన స్థానికుడు సమ్మతం తెలుపడంతో,వివాదం సద్దు మనిగింది, విగ్రహం ఏర్పాటుకు సుగమం అయింది,ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి, దళిత సంఘాల నాయకులు, దూడ భూమయ్య మంతెన,లక్ష్మణ్ మోకెనపల్లి సతీష్ ,,ఎనగందుల సంతోష్ ,గౌరీ చిరంజీవి, దేవి రవీందర్ , మహేష్ సదన్, వడకపురం రవి ,తదితరులు పాల్గొన్నారు,



## రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట: ప్రభుత్వ ఆది శ్రీనివాస్

**మేడిపల్లి ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి:** మేడిపల్లి మండల కేంద్రంలో మార్క్ఫెడ్, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతులను రాజులుగా చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. తెలంగాణలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి, మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర కల్పించామని చెప్పారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

త్వరలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు రూ.5 లక్షల జీవిత బీమా అందించే ఇందిరమ్మ ఆత్మీయ బరోసా పథకం అమలు చేస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ మేడిపల్లి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి,బీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,తహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో గంగాధర్,అధికారులు నాయకులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలకు శాశ్వత భవనం కోసం స్థలం కేటాయింపు

**మేడిపల్లి ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**
మేడిపల్లి మండల కేంద్రంలో గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి సహకారంతో జూనియర్ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని మండల రెవెన్యూ అధికారులు కేటాయించారు.ఈ సందర్భంగా కళాశాల భవనం కోసం స్థలం కేటాయించిన ఆది శ్రీనివాస్ గారికి మేడిపల్లి ప్రజల తరపున కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, కళాశాల చైర్మన్ మార్గం నర్సారెడ్డి, కళాశాల కమిటీ సభ్యులు చేపూరి నాగరాజు, వెలమ నవీన్ రెడ్డి, శంకర్, సర్పంచ్ గయ్య అంజన్న, ఉప సర్పంచ్ గడ్డం జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, ఉరుమడ్ల నర్సయ్య, ఎడమల రాజేందర్ రెడ్డి, DIEO నారాయణ, ప్రిన్సిపల్ రమేష్ బాబు, RI ప్రవీణ్, జీపీఓ మానష పాల్గొన్నారు.

## కొడిమ్యాల తహసీల్దార్‌గా నరేష్ బాధ్యతలు స్వీకరణ

**కొడిమ్యాల, ఏప్రిల్ 09,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల నూతన తహసీల్దార్‌గా నరేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన కిరణ్ కుమార్ మల్యాలకు బదిలీ కాగా, జగిత్యాల కలెక్టరేట్లో విధులు నిర్వర్తించిన ఆయన ఇక్కడికి వచ్చారు.



## కోరుట్లలో విద్యుత్ ప్రజా బాట

- స్మార్ట్ మీటర్లతో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు
- అధికారుల పర్యవేక్షణ




**కోరుట్ల,ఏప్రిల్ 09 ప్రజాజ్యోతి:** ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ చేపట్టిన విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం కోరుట్ల పట్టణంలో నిర్వహించబడింది. జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, వినియోగదారుల సమస్యలపై అధికారులు దృష్టి సారించారు.ఈ సందర్భంగా సుదర్శనం మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వినియోగదారునికి నాణ్యమైన విద్యుత్ అందించడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని, ముఖ్యంగా స్మార్ట్ మీటర్ల అమరిక ద్వారా సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చుతున్నామని వెల్లడించారు.కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వివిధ విద్యుత్ నియంత్రికల వద్ద అమర్చిన స్మార్ట్ మీటర్లను తనిఖీ చేసి, వాటి పనితీరును సమీక్షించారు. ఈ మీటర్లు విద్యుత్ వినియోగాన్ని ఖచ్చితంగా నమోదు చేయడమే కాకుండా, లోపాలను త్వరగా గుర్తించడంలో సహాయపడతాయని అధికారులు వివరించారు. దీని వల్ల విద్యుత్ సరఫరా నాణ్యత పెరిగి వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు.కోరుట్ల పట్టణంలో 160 kVA మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రాధాన్యతగా స్మార్ట్ మీటర్లు అమర్చుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, పట్టణవ్యాప్తంగా విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు., విద్యుత్ సిబ్బంది పని సమయంలో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యుత్ లైన్లపై పనిచేసేటప్పుడు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడం అత్యంత అవసరమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి విభాగ ఇంజనీర్ (డివిజనల్ ఇంజనీర్) మధుసూదన్, జగిత్యాల సాంకేతిక విభాగ ఇంజనీర్ గంగారాం, కోరుట్ల సహాయ విభాగ ఇంజనీర్ భూమేశ్వర్, సహాయ ఇంజనీర్ శ్యామ్, జగిత్యాల సాంకేతిక సహాయ ఇంజనీర్ మరియు కోరుట్ల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్గటూర్ మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన



**ఎండపల్లి,/వెల్గటూర్, ఏప్రిల్ 08, ప్రజా జ్యోతి :**జగిత్యాల జిల్లా వెల్గటూర్, మండలంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. వెల్గటూర్ మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రత్యక్షంగా ప్రణాళికల పనులను కలెక్టర్ పరిశీలించారు.మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమ్మరిపల్లి గ్రామంలోని ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసి, పాఠశాల పరిస్థితులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సమీక్షించారు. అనంతరం స్తంభంపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీ లను సందర్శించి, నర్సరీ లో పెంచుతున్న మొక్కల స్తితి గతులను,వాటి సంరక్షణ విధానాలను స్వయంగా పరిశీలించారు, అనంతరం వెల్గటూర్ మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న జన గణన పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా కార్యాలయంలో కొనసాగుతున్న జన గణన ప్రక్రియ పై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు, జన గణన ప్రక్రియను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని,సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేసి లక్ష్యాలను,సాధించాలని ఆదేశించారు,. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ఎలాంటి అలసత్వం సహించబోమని, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు ఉపయోగ పడేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ,డి ఆర్ డి ఓ రఘువరన్,హౌసింగ్ పీడీ ప్రసాద్,తహశీల్దార్ శేఖర్,ఎంపిడిఓ ,ఎంపీఓ,స్తానిక సర్పంచ్ స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు,

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లు అప్పగింత



**కథలాపూర్, ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):** నూతన సాంకేతిక పరిజ్ఞానం(సీఈఐఆర్)తో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను వెతికి పట్టుకోవడంలో కథలాపూర్ పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండలంలోని గాంధారి శ్రీనివాస్, దుంపేట లక్ష్మి ఇటీవల వేర్వేరుచోట్ల తమ సెల్ ఫోన్‌లను పోగొట్టుకున్నారు. ఈమేరకు స్థానిక కథలాపూర్ పోలీసులను ఆశ్రయించి తమ సెల్ ఫోన్‌లు పోయాయని ఫిర్యాదు చేశారు. వేర్వేరుగా కేసులు నమోదు చేసిన పోలీసులు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటింటీ రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన ఇద్దరి సెల్‌ఫోన్లను వెతికి పట్టుకున్నారు. ఈక్రమంలో ఎస్‌ఐ రవికిరణ్ బాధితులను గురువారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఫోన్లను స్వయంగా అందజేశారు.



## నియోజకవర్గంలో దామోదర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం


**దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ లో పాల్గొన్న ప్రణవ్**




**జమ్మికుంట, ఏప్రిల్09 ( ప్రజాజ్యోతి ):** రాజకీయాల్లో ప్రజల అవసరాల కోసం పనిచేసి కరీంనగర్ జిల్లా టైగర్ గా,నమ్మకానికి,విశ్వసనీయతకు మారు పేరు తెచ్చుకున్న మహా నాయకుడు ముద్దసాని దామోదర్ రెడ్డి అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున కరీంనగర్ పట్టణ శివారులోని సదాశివపల్లిలో పెద్దపల్లి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆధ్వర్యంలో ఆయన 14వ వర్ధంతి సందర్భంగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ముద్దసాని దామోదర్ రెడ్డి గురించి జిల్లాలో తెలియని వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదని,వ్యక్తిగతంగా మా కుటుంబానికి,మా తాత వొడితల రాజేశ్వర్ రావు కు చాలా దగ్గరి వ్యక్తి అని,వారి నుండి మాలాంటి యువతర నాయకులం నేర్చుకోవాల్సింది చాలా ఉందని,వారి ఆశయాలకు అణుగుణంగా ప్రజా జీవితంలో పనిచేస్తామని,హుజూరాబాద్ నియోజకవర్గంలో దామోదర్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రణవ్ తెలిపారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో పెద్దపల్లి శాసన సభ్యుడు విజయ రమణారావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లోనే కాదు రాష్ట్ర స్థాయిలో దామోదర్ రెడ్డికి అభిమానులు ఉండేవారని,వారి తర్వాత ఆ ప్రాంతానికి నాయకత్వం వహించే నాయకుడిగా వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్,కరీంనగర్ మేయర్ శ్రీనివాస్,సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు మల్లేష్,దామోదర్ రెడ్డి అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

**కథలాపూర్, ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తాండ్రియాల గ్రామ సర్పంచ్ జాంగ్ శివాని రంజిత్ ముందస్తు చర్యలు చేపట్టారు. నీటి కొరత తీవ్రత పెరగకముందే సమస్యను అంచనా వేసి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద గురువారం పంచాయితీ నిధులతో కొత్త బోర్ వేయించే పనులను చేపట్టించారు. ప్రతి ఏడాది వేసవిలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈసారి ముందుగానే గ్రామ పంచాయతీ చర్యలు తీసుకోవడంతో స్థానికుల్లో ప్రశంసలు అందుకుంటోంది. బోర్ ఏర్పాటుతో గ్రామంలో తాగునీటి సరఫరా కొంతవరకు మెరుగుపడనుంది. ముందస్తు ప్రణాళికతో చేపట్టిన ఈ చర్యలు వేసవిలో నీటి ఎద్దడి ఉపశమనం కలిగిస్తాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల అవసరాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్న సర్పంచ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగ శివాని రంజిత్, ఉపసర్పంచ్ జనార్దన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవీందర్, కరోబార్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు షాక్‌తో మృతి చెందిన మూగజీవాలకు నష్టపరిహారం చెక్కుల పంపిణీ

**భీమారం ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** :భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో ఇటీవల కరెంటు షాక్‌తో మృతి చెందిన మూగజీవాలకు సంబంధించిన నష్టపరిహారాన్ని విద్యుత్ అధికారులు లబ్ధిదారులకు చెక్కు రూపంలో అందజేశారు.విద్యుత్ శాఖ ఏఈ బి. అశోక్, సబ్ ఇంజనీర్ దామోదర్ గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా లింగంపెల్లి గంగనర్సయ్యకు చెందిన గేద మృతి చెందడంతో రూ.40,000 చెక్కును, జక్కుల మల్లేశం కు చెందిన మేక మృతి చెందడంతో రూ.7,000 చెక్కును అందజేశారు.అనంతరం కరెంటు వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా సూచనలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎల్‌ఎం శ్రీధర్, మంతెన రాజేందర్, మంతెన రమేష్, నడిపి మల్లయ్యతో పాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో హ్యాపీ క్లబ్



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ (ప్రజాజ్యోతి )** స్థానిక బోయవాడ శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా *హ్యాపీ క్లబ్* (ఫ్యామిలీ పేస్ట్) ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ 7వ తరగతి పిల్లలు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ న్యాలకొండ పద్మజా మాట్లాడుతూ, కుటుంబం దాని యొక్క బాధ్యత, తల్లిదండ్రులు వారి యొక్క విలువలు, పిల్లల కోసం వాళ్ళు ఎంత కష్టపడుతున్నారు అనేది తెలుసుకోవడమే ప్రధాన కారణమని విద్యార్థులకు సూచించారు. ఈ కాలంలో పిల్లలకు చదువుకున్న సంస్కారం ముఖ్యమని అది మనమే నేర్పించాలని ఈ వేదికగా తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా పాఠశాలల ఏజీఎం ఎం. రాజు హాజరయ్యి పిల్లలను వారి యొక్క మనస్తత్వాలను అర్థం చేసుకోవడంలో మనం కొంచెం ముందుండాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ ప్రవీణ్ డీన్ విజయకృష్ణ, జోనల్ పి ఈ టి శ్రీకాంత్,ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఇప్పపెల్లి చెక్ డ్యామ్ పరిశీలన

**కథలాపూర్, ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):** మండలంలోని ఇప్పపెల్లి చెక్డ్యామ్‌ను ఇరిగేషన్ అధికారులు గురువారం సందర్శించారు. ఇప్పపెల్లి నుండి తాండ్రియాలకు వచ్చే నీటిప్రవాహం వద్ద గోడ పగిలిన గోడను పరిశీలించారు. పలిగిన గోడను త్వరలోనే మరమ్మతులు చేసి బలపరుస్తామని హామీ ఇచ్చారు. దీనితో స్థానిక రైతులు కొంత ఊరట వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్పందించి అధికారులతో మాట్లాడి పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ సర్పంచులు జంగా శివాని రంజిత్, సంభ నవీన్, ఉపసర్పంచులు సుజాత రంజిత్, జనార్దన్ రెడ్డి, కల్లూరి రమేష్, రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

## దేవ్‌జీని కలిసిన బీసీ సంఘం నాయకులు

**కథలాపూర్ల, ఏప్రిల్ 9(ప్రజాజ్యో-తి):** ఇటీవల లొంగిపోయిన మావోయిస్ట్ నాయకుడు కేంద్ర కమిటీ సభ్యుడు తిప్పరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని కథలాపూర్ బీసీ సంఘం నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడిన నాయకులు, సమాజంలో శాంతి, అభివృద్ధి కోసం ఆయన తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు.

మావోయిస్ట్ కార్యకలాపాల నుండి బయటకు వచ్చి సాధారణ జీవితంలోకి చేరేందుకు తీసుకున్న అడుగు మంచి మార్గదర్శకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. యువత తప్పుదోవ పట్టకుండా, ప్రధాన ప్రవాహంలో చేరేలా దేవ్‌జీ వంటి వారు ఆదర్శంగా నిలవాలని సూచించారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్, పీసీసీ తోట్ల అంజయ్య, గంగం దేవేంద్ర గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా టైగర్ దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ

**ఘన నివాళులు అర్పించిన కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్...**

**జమ్మికుంట, ఏప్రిల్ 9 ( ప్రజాజ్యోతి ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కమాలపూర్ ఎమ్మెల్యే దివంగతనేత జిల్లా టైగర్ దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ గురువారం కరీంనగర్ పరిధిలోని సదాశివపల్లి లో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కే డి సి సి మాజీ వైస్ చైర్మన్ పింగళి రమేష్ మాట్లాడుతూ.... అప్పటి కమలాపూర్ నియోజకవర్గంలో ఎదురు లేని నాయకుడిగా ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలిచిన లీడర్ దామోదర్ రెడ్డి అని కొనియాడారు. ఆ రోజుల్లో రాజకీయాలకు నూతన ఒరవడిని సృష్టించాడని ఎంతోమంది యువకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి వారికి బంగారు భవిష్యత్తును అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీని తనను నమ్ముకున్న నాయకులకు వెన్నంటి ఉండి ఏ కష్టం వచ్చినా ఆదుకునే మనస్తత్వం గల నాయకుడు దామోదర్ రెడ్డి అని అన్నారు. తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది దామోదర్ రెడ్డి అని ఆయన సలహాలు సూచనలతోనే రాజకీయాల్లో ఈ స్థాయికి వచ్చానని ఆయన లేని లోటు బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ఎలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపర్తి అఖిల్ గౌడ్, జోడు కుమారస్వామి, బిట్ల రాజేందర్ తదితరులు ఉన్నారు.

# జమ్మికుంటలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

**జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్**



**జమ్మికుంట, ఏప్రిల్ 09: ( ప్రజా-జ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కరీంనగర్ గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహించారు. జాతీయ గణాంక శాఖ 2026 సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై ఈ సర్వే చేపడుతోంది. ఈ సందర్భంగా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ గురువారం పట్టణంలో సర్వే నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలను ఎంపిక చేసి ప్రజల ఉపాధి పరిస్థితులను అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు.మొదట కుటుంబాల సాధారణ వివరాలను సేకరించి, అనంతరం ఎంపిక చేసిన కుటుంబాలపై మొబైల్ ట్యాబ్ ద్వారా మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే నిర్వహించి ప్రత్యేక ట్యాబ్‌లో నమోదు చేయనున్నట్లు చెప్పారు. సర్వేలో కుటుంబ యజమాని పేరు, సభ్యుల విద్యా అర్హతలు, చదువు మానేసిన వారు, ఉన్నత చదువులు, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి వివరాలు సేకరిస్తున్నారు. రోజువారి కూలీల విషయంలో వారంలో చేసిన పని, పని గంటలు, వేతనం వివరాలను నమోదు చేస్తున్నారు. అలాగే స్వయం ఉపాధి పొందుతున్న మహిళల ఆదాయ వివరాలు కూడా సేకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మొహ్మద్ ఆయాజ్, మేనేజర్ జి.రాజిరెడ్డి, ఎంపీఎస్ ఓ.రమేష్, వార్డ్ ఆఫీసర్లు కుమారస్వామి, కౌన్సిలర్లు బత్తుల లక్ష్మయ్య, గుర్రం కావ్య, మెప్మా సిబ్బంది, ఆర్పీలు శ్రీదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో రూ.1.40 కోట్ల జీతాల కుంభకోణం



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 09,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో భారీ ఆర్థిక కుంభకోణం గురువారం వెలుగులోకి వచ్చింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపిన వివరాల ప్రకారం మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ఘటన సంచలనం సృష్టించింది.సుమారు రూ.1,40,18,308 మేర నిధులు అక్రమంగా మళ్లించబడినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచారణలో తేలింది.గతంలో పేసెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి ఈ మోసానికి పాల్పడినట్లు గుర్తించారు.మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఎంప్లాయీ ఐడీలను వినియోగించి,ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చి జీతాలు డ్రా చేసినట్లు తెలిపారు.ఇందుకోసం నిందితుడు ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, వాటికి తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానించి 2022 నుండి 2026 వరకు నిరంతరం ప్రభుత్వ సొమ్మును కాజేశాడు. అక్రమంగా పొందిన డబ్బుతో పర్సనల్ లోన్లు తీసుకోవడంతో పాటు,వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది.ఈ ఘటనపై పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కరీంనగర్ Iటౌన్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు తెలిపారు. ఈ కుంభకోణంలో మరెవరైనా ప్రమేయం ఉందా అన్న కోణంలో అంతర్గత విచారణ కొనసాగుతోందని, పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం సంబంధిత వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ స్పష్టం చేశారు,

# తేనెటీగల దాడి... మహిళకు తీవ్ర గాయాలు

**వీణవంక, ఏప్రిల్ 9 (ప్రజా-జ్యోతి ):** వీణవంక మండలం కనపర్తి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉపాధి హామీ పనుల నిమిత్తం రోజువారీ కూలి పనికి వెళ్లిన పార్లపల్లి చిలుకమ్మ పై ఆకస్మికంగా తేనెటీగలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.ఈ ఘటనను గమనించిన ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. చిలుకమ్మను హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. రానవేనా క్రాంతి జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో .కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు. రానవేన క్రాంతి .జన్మదిన వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు. శాలువలు కప్పి జన్మదిన వేడుకలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు. సోన్నాయి టెంకం శివ రామకృష్ణ.మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. ఏఎంసి డైరెక్టర్లు. ఏనగంటి రవి. దాగేటి రామచంద్రం. కొంత మధుకర్. దూస సదయ్య. వడ్లూరి సాగర్ .సొన్నాయి టెకం ప్రేమ్ సాగర్. రాచకొండ రాజు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి సమావేశం కు తరలిరండి

**జమ్మికుంట, ఏప్రిల్ 9: ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని టీయూఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18వ తేదీ శనివారం హైదరాబాద్ తార్నాకలోని మర్రి కృష్ణా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ విజయశాంతి, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ ఖాసిం వంటి ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు.డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి తెలంగాణ ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆనంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్, రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, ఉత్తర తెలంగాణ మహిళా కన్వీనర్ ఐల ప్రసన్న, కటంగూరి శ్రీకాంత్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఆరే రమేష్ రెడ్డి, సరిగొమ్ముల సదానందం, రేణుకుంట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


# చలివేంద్రం ఏర్పాటు

**పోతిరెడ్డిపల్లిలో ప్రజలకు తాగునీటి సౌకర్యం**



**వీణవంక, ఏప్రిల్ 9 ( ప్రజాజ్యో-తి )** వేసవి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పోతిరెడ్డిపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గజ్జల మొగిలయ్య ప్రారంభించారు.ప్రయాణికులు, గ్రామ ప్రజలు మరియు దారిన వెళ్లే వారికి చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా ఈ ఏర్పాట్లు చేశారు. ఎండల తీవ్రత కారణంగా తాగునీటి అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల మొగిలయ్య మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎలాంటి తాగునీటి కొరత తలెత్తకుండా గ్రామపంచాయతీ తరపున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రజలు ఎండల సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదం ఒకరు మృతి ఒకరికి గాయాలు



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం లోని వెంకటాపూర్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది గంభీరావుపేట మండలం నాగంపేటకు చెందిన ట్రాక్టర్ యజమాని కుమారుడు మనోజ్ అక్కడికక్కడే మృతి చెందారు .డ్రైవర్ నితీష్ గాయాలతో ఆసుపత్రికి తరలింపు, ట్రాక్టర్ సర్వీసింగ్ కి వెళ్లి వస్తూ ఉండగా ఈ సంఘటన జరిగినట్టు స్థానికులు తెలిపారు.

# నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు*
- అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి*
- జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సి ఎస్



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్- 09 ప్రజా జ్యోతి;**నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ..రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ*, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఈ నెల 13నుంచి గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ ,డిసిపి రాంరెడ్డి* లతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్ ,మున్సిపల్ మిషనర్లు వెంకటేష్, మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులకు పోలీసు వారు విజ్ఞప్తి...



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్ల పై పెట్టుకోవడం వలన రాత్రి సమయాల్లో వాటిని గ్రహించలేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి కావున రైతులెవరు రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని ఎవరైనా రోడ్డుపై వరి ధాన్యం ఆరబెట్టిన కారణంగా ప్రమాదాలు జరిగితే అట్టి బాధ్యత యజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.



## నారాయణపూర్లో ఉచిత వైద్య శిబిరం

**గంగాధర ఏప్రిల్ 09:(ప్రజా జ్యోతి):**గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సర్పంచ్ దీకొండ బాబలక్ష్మి మధు వైద్య సేవల పై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాణించాలి: కలెక్టర్

**ముల్కనూర్ మోడల్ స్కూల్‌కు కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శన**



**చిగురు మామిడి/ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. ఇందుకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆమె కోరారు. గురువారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల విస్తీర్ణం, విద్యార్థుల సంఖ్య, బోధన విధానం వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. వారి చదువులు, వసతులు, పరీక్షల సిద్ధతపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల భవన సముదాయం, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, తహసీల్దార్ ముద్దసాని రమేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ సాంబారి భారతమ్మ,ఎంపీడీవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చిగురుమామిడి పీహెచ్‌సీపై కలెక్టర్ సమీక్ష**

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. పేషంట్లతో మాట్లాడి వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశమై ప్రజల మెప్పు పొందేలా సేవలు అందించాలని సూచించారు.బాధ్యతాయుతంగా సేవలు అందిస్తే ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. పీహెచ్‌సీలోని విభాగాలు, మందుల నిల్వలను పరిశీలించిన కలెక్టర్ పక్కనే ఉన్న పల్లె దవాఖానను కూడా సందర్శించారు. ఈకార్యక్రమంలో డిపిఒ జగదీశ్వర్ ,తాసిల్దార్ రమేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచ్ ఆకవరం భవాని, వైద్య అధికారి రమేష్,అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లారెడ్డి పల్లిలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం

**వీణవంక, ఏప్రిల్ 9( ప్రజాజ్యోతి )** వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో ఈ నెల 27 నుండి 29 వరకు శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ని ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి తో పాటు మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతి రెడ్డి, నాయకులు పల్లెర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో ఏ ఎల్ ఎం ఎస్ సి సమావేశం

**చొప్పదండి ,ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని తొమ్మిదవ అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఏ ఎల్ ఎం ఎస్ సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పోషణ లోపం గుర్తించి తల్లులు పిల్లలకు బాలామృతం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్ పిట్టల కోమల, గర్భిణీలు, బాలింతలు, మల్లీశ్వరి, లావణ్య అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన ఫౌండేషన్ లక్ష్యం

**చొప్పదండి, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి):** దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే యూత్ ఫర్ జాబ్స్ ఫౌండేషన్ లక్ష్యంగా పనిచేస్తుందని యూత్ ఫర్ ఫౌండేషన్ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ రాజమౌళి పేర్కొన్నారు. జిల్లాలోని ఎనిమిది మండలాలలో దివ్యాంగులకు ఉచితంగా కిట్లను పంపిణీ చేశామన్నారు. దివ్యాంగులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా వారికి ప్రత్యేక శిక్షణ అందించి స్వయం ఉపాధి కల్పిస్తామని తెలిపారు. యూత్ ఫర్ జాబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ద్వారా చొప్పదండి సెంటర్ లో వివిధ సూక్ష్మ వ్యాపారాల లో శిక్షణ పొందిన దివ్యాంగులకు వ్యాపారానికి సంబంధించిన కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చొప్పదండి మండల కోఆర్డినేటర్ సతీష్ కుమార్, జిల్లా ఇన్చార్జీలు రాజు, కృష్ణ పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి

- అభివృద్ధి దూరం... చెత్త ప్రాజెక్ట్ దగ్గరా?
- గత ప్రభుత్వ తప్పిథంమే నేటి శాపమా?
- ఛాంపిన వాడే సంతాప సభ పెట్టినట్లు మద్దతు
- సామాజిక వేత్త సబ్బాని వెంకట్



**జమ్మికుంట, మార్చి 09 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పట్టణ సమీపంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని సామాజిక వేత్త సబ్బాని వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.సామాజిక వేట్ సబ్బాని వెంకట్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని హుజురాబాద్ సమీపంలో డంపింగ్ యార్డ్ ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పెట్టి జీవో జారీ చేశారని మండిపడ్డారు.. జీవో జారీ చేసిన విషయం తెలిసిన నాటి నుండి ప్రజలకు అవగాహన కల్పిస్తూ డంపింగ్ యార్డ్ పై పోరాటం చేస్తున్నానని తెలిపారు.. అయితే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. 24 గంటల నిరాహార దీక్ష చేస్తూ చంపిన వాడే సంతాప సభ ఏర్పాటు చేసినట్లుగా మద్దతు తెలుపుతున్నారని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే హుజురాబాద్ కి డంపింగ్ యార్డ్ ప్రతిపాదన చేస్తున్నప్పుడు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. ఇప్పుడు డంపింగ్ యార్డ్ ఎత్తివేడమా తన ప్రాణాలు పోవడం అని ప్రజలను మభ్యపెట్టి విధంగా నిరాహార దీక్ష చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా హుజురాబాద్ ప్రాంతానికి న్యాయం జరగడానికి అందరూ అఖిలపక్షంగా పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని పర్యావరణ కలుషిత రహితంగా ఏర్పాటు చేయుటకు కలిసి పని చేయాలని సూచించారు.

**అభివృద్ధి దూరం...**
**చెత్త ప్రాజెక్ట్ దగ్గరా? :**

హుజురాబాద్ ప్రాంతం దశాబ్దాలుగా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో వెనుకబడిందని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా వ్యవసాయం, మౌలిక సదుపాయాలపై సరైన దృష్టి లేకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందని అన్నారు. ఈ ప్రాంతానికి గౌరవంగా చెప్పుకునే స్థాయి విద్యాసంస్థలు, పెద్ద కంపెనీలు, ఉపాధి కల్పించే పరిశ్రమలు రాకపోవడం వల్ల యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారని సబ్బాని వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలు పూర్తి చేసిన యువతకు సరైన అవకాశాలు లేక చిన్నపాటి పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చాలామంది వ్యవసాయం లేదా చిన్న వ్యాపారాలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో డంపింగ్ యార్డ్, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు వల్ల స్థానిక ప్రజల జీవనోపాధి, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

**పర్యావరణానికి ముప్పు...**
**జనజీవనం కష్టం :**

డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం పెరిగే అవకాశం ఉంది. చెత్త కుప్పల నుంచి వచ్చే దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడటమే కాకుండా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. చెత్తలోని విషపూరిత రసాయనాలు భూమిలో కలిసిపోవడంతో భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. దీని వల్ల చుట్టూ ఉన్న ప్రాంతాల్లో తాగునీటి నాణ్యత దెబ్బతిని ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. వ్యవసాయ భూముల సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే పంటల దిగుబడి తగ్గిపోవడం, నేల నాణ్యత క్షీణించడం వంటి సమస్యలు తలెత్తుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన హుజురాబాద్ ప్రాంతానికి ఈ నిర్ణయం మరింత భారంగా మారుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల్లో ఈ సమస్యపై వ్యతిరేకత పెరుగుతున్నప్పటికీ రాజకీయ నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి కీలక సమస్యలను ఉపయోగించుకోవడం సరైంది కాదన్నారు.హుజురాబాద్ ప్రాంత ప్రజల భావోద్వేగాలను గమనించి, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు డంపింగ్ యార్డ్ తరలించడం కోసం తన ప్రాంత జనజీవనం కోసం అవసరమైతే నిరాహారదీక్ష చేయడానికి అయిన సిద్ధం అని సబ్బాని వెంకట్ హెచ్చరించారు.



హుజురాబాద్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని

## కలెక్టర్‌కి వినతి పత్రం

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ఏప్రిల్09 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పట్టణ సమీపంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల కేవలం హుజురాబాద్ మండలం,పట్టణ ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ఉన్న సైదాపూర్, కేశాపట్నం, మానకొండూర్ భీమదేవరపల్లి మండలాల ప్రజలు, రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ కారణంగా గాలి, నీరు, భూమి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, ముఖ్యంగా రైతుల వ్యవసాయ భూములు, పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రజల ఆరోగ్యం, రైతుల భవిష్యత్తు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలనుకుంటున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని కలెక్టర్ ని కోరారు.. ఎమ్మెల్యే గారితో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ బండ శ్రీనివాస్,మున్సిపల్ చెర్మన్ ప్రశాంత్ కుమార్,కౌన్సిలర్ రవీందర్ రావు రాజపల్లి సర్పంచ్ మల్లరెడ్డి,మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి మాజీ సహకార సంఘం చెర్మన్ కొండల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రమేష్ ఉప సర్పంచ్ సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## డ్రైన్ ఎండ్ సోక్ ఫిట్‌లోకి మురికి నీటి మళ్లింపు

**రామగిరి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :**రామగిరి మండలం రత్నాపూర్ పరిధిలోని రాంనగర్‌లో నిల్వై ఇబ్బందులకు కారణమవుతున్న మురికి నీటిని గురువారం డ్రైన్ ఎండ్ సోక్ ఫిట్ లోకి మళ్లించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో సోక్ ఫిట్ నిర్మాణం చేపట్టి సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపించారు. మురికి కాలువలో భారీగా పేరుకుపోయిన నీరు సోక్ ఫిట్‌లోకి చేరడంతో ప్రాంతంలో నెలకొన్న దుర్వాసన, దోమల సమస్య కొంతవరకు తగ్గుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ చర్యతో ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజ, సెక్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి వేడి దృష్ట్యా ఉపాధి కూలీలతో

## జాగ్రత్తగా పనులు నిర్వహించాలి

**- ఏ.పి.డి. కొమ్మెర సత్యనారాయణ**

**రామగిరి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :**వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఏ.పి.డి. కొమ్మెర సత్యనారాయణ సూచించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని పనులను పరిశీలించిన ఆయన, ఎండ తీవ్రత నుంచి కూలీలను రక్షించేందుకు ఉదయం వేళల్లోనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల మధ్యలో పనులను ముగించడంతో పాటు, రోజుకు రెండుసార్లు ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్‌లో ఫోటోలు నమోదు చేయాలని తెలిపారు. కూలీల వేతనాన్ని రూ.272 నుంచి రూ.307కు పెంచిన విషయాన్ని వెల్లడిస్తూ, ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించే విధానం అమల్లో ఉందన్నారు. పనిస్థలాల్లో షెడ్ నెట్ గుడిసెలు ఏర్పాటు చేసి, చల్లటి తాగునీరు, మజ్జిగ అందించడం ద్వారా వేడి నుంచి ఉపశమనం కల్పించాలని సూచించారు. ఓ.ఎస్.ఆర్ పాకెట్ల పంపిణీ జరుగుతోందని, త్వరలో పథకానికి వి.బి.జి. రాం జి అనే కొత్త పేరు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 3 లక్షల మంది కూలీలు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఐరిస్, ఈకేవైసీ సమస్యలపై కూలీలతో నేరుగా మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.





## మొలంగూర్ ఎక్స్ రోడ్ లొ ప్రమాదం వ్యక్తి స్పాట్ డెడ్,

**శంకరపట్నం: ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది స్థానిక కథనం ప్రకారం కొత్తగట్టు గ్రామానికి చెందిన కోరం రాజు రెడ్డి కేశపట్నం నుండి తమ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు మార్గ మధ్యలో జాతీయ రహదారిపై ఇసుక లారీ బలంగా ఢీకొట్టడం తో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందాడు తీవ్ర గాయాలైన రాజిరెడ్డిని శంకరపట్నం పోలీసులు 108 వాహనంలో హాస్పిటల్ కి తరలించారు

# జాతీయ స్థాయి లో వేముల వాడ టీచర్ కు గుర్తింపు



**వేములవాడ,ఏప్రిల్,9:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణం లోని స్థానిక (పీఎం శ్రీ. జెడ్. పి. ఎచ్. ఎస్ ) బాలికల. ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కె. రాధిక కు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. భారతీ ఎయిర్టెల్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయుల ( టి. ఎల్. ఏం ) బోధనా సామగ్రి. తయారీ పోటీల్లో ఆమె రూపొందించిన. (పరమాణు నిర్మాణం) నమూనాకు ద్వితీయ బహుమతి లభించింది.

క్లిష్టమైన సైన్స్ అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించడంలో ఆమె చూపిన సృజనాత్మకతకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి నేతృత్వంలో రాధిక టీచర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.రాధిక కృషిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో ఇటువంటి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు.ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయుల మాట్లాడుతూరాధిక సాధించిన ఈ విజయం మన పాఠశాలకే కాకుండా జిల్లాకే గర్వకారణం. ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతతో బోధనను సులభతరం చేస్తే విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఈ విజయం విద్యార్థులకు మరియు తోటి ఉపాధ్యాయులకు గొప్ప స్ఫూర్తినిస్తుంది" అని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారుఉపాధ్యాయులు బి. కృష్ణ,. బాలరాజు, పి. సత్యనారాయణ, ఏ. సరళ, టి. సరిత, టి. బాబు రాజు, జె. రవీందర్ రావు, ఎన్. స్వాతి, సిహెచ్.అరుంధతి కె. సుచరిత పి.వనిత పి సవిత. జి.వనిత ఏ.సునీత సిబ్బంది తదితరులు పాల్గొని రాధిక కు అభినందనలు తెలియజేశారు.



### ముస్తాబాద్‌లో యువతకు వేదికగా కెసిఆర్ కప్

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ముస్తాబాద్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ రేపు (ఏప్రిల్ 10, 2026) నుండి ప్రారంభం కానుంది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ముస్తాబాద్ పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎదురుగా ఉన్న సమ్మక్కసారలమ్మ ప్రాంగణంలో క్రికెట్ గ్రౌండ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు పాల్గొన్నారు.అలాగే మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మాజీ అధ్యక్షులు ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు మరియు యువత ఈ టోర్నమెంట్‌లో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

ఏప్రిల్ 10 నుండి 25 వరకు జరగనున్న ఈ కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.

## బడుగు వర్గాల అండగా ప్రజా ప్రభుత్వం.



**శంకరపట్నం:ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో రైతు వేదికలో మండల సంబంధించిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యుడు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు మరియు గుడాటిపల్లి గ్రామంలో అంగన్వాడి భవనం నూతనంగా నిర్మించారూ మరియు చింతగుట్ట గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించినరూ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గుడాటిపల్లి సర్పంచ్ అనూష భాస్కర్,ఉపసర్పంచ్ సుభాష్ రెడ్డి మామిడి గణపతి కుంట రామ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి గాజుల మహేష్ గౌడ్ రమేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## భూమి ఎంక్వైరీకి రూ.10 వేల లంచం



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి వెలుగులోకి వచ్చింది. భూమి ఎంక్వైరీ నిర్వహించేందుకు రూ.10 వేల లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ శ్రీమాన్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.

రాయదండి గ్రామానికి చెందిన రైతు వెంకటస్వామి భూమి ఎంక్వైరీకి సంబంధించి ఆర్ఐ శ్రీమాన్ లంచం కోరడంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు గురువారం అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంలో రైతు వెంకటస్వామి లంచం డబ్బులు ఇస్తుండగా అక్కడే ఏసీబీ అధికారులు దాడి చేసి ఆర్ఐ శ్రీమాన్‌ను పట్టుకున్నారు.దాడి అనంతరం అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో సుమారు ఐదు గంటల పాటు తనిఖీలు, విచారణ నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఆర్ఐ శ్రీమాన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఆయనను కరీంనగర్ ప్రత్యేక కోర్టులో హాజరు పరచనున్నట్లు వెల్లడించారు.

## ఏప్రిల్ 12న మెగా మాక్ టెస్ట్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్- 09 ప్రజా జ్యోతి;** యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, పోలీస్ ఉద్యోగాల సాధనపై దృష్టిసారించాలని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* తెలిపారు.

బుధవారం *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో "పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్" లో భాగంగా నిర్వహించనున్న మెగా మాక్ టెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,* పెద్దపల్లి జిల్లా యువత పోలీస్ విభాగంలో SI/Constable, Forest Beat Officer ఉద్యోగాలకు సన్నద్ధం కావడానికి ఈ మెగా మాక్ టెస్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల విధానంలోనే రాత పరీక్ష నిర్వహించడంతో పాటు అభ్యర్థుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించే విధంగా ఫిజికల్ ఈవెంట్స్ కూడా నిర్వహించబడతాయని తెలిపారు.పెద్దపల్లి జిల్లా లో పోలీస్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

రాత పరీక్షలో 1వ బహుమతి రూ.10,000, 2వ బహుమతి రూ.5,000, 3వ బహుమతి రూ.2,000, 4వ బహుమతి రూ.1,000 ఇవ్వబడుతాయని తెలిపారు. అలాగే ఫిజికల్ ఈవెంట్స్‌లో కూడా అదే విధంగా బహుమతులు అందజేయబడతాయని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈ నెల 10వ తేదీగా నిర్ణయించబడినదని, అభ్యర్థులు QR కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949725997, 9573688952, 8333044460 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

జిల్లావ్యాప్తంగా యువత ప్రతిభను నిరూపించుకొని పోలీస్ ఉద్యోగాల సాధనలో ముందడుగు వేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డీఎంఓ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, లెంకల మహిపాల్ రెడ్డి (ఎక్స్ ఆర్మీ), యంగ్ ఇండియా మిషన్ సభ్యురాలు శ్వేత రెడ్డి, సిరిప్రియా దర్శిని తదితరులు పాల్గొన్నారు.

### కొండాపూర్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి

## ప్రజా బాట కార్యక్రమం




**ముస్తాబాద్, ఏప్రిల్ 9( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) ఆధ్వర్యంలో "ప్రజా బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సహాయ ఇంజనీర్ (ఏఈ) విష్ణు తేజ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా ఏఈ విష్ణు తేజ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామ స్థాయిలోనే విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో రైతులు తమకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను అధికారులకు వివరించగా, అధికారులు వాటిని నమోదు చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ జగదేశ్, లైన్మెన్ గంతే సత్తయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వెల్లడించారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

### పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తూన్న

## కాంగ్రెస్ సర్కార్



**గంభీరావుపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) :** గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం రోజున నూతనంగా నిర్మించబడినటువంటి ఇందిరమ్మ గృహప్రవేశ తాసిల్దార్ మారుతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, ఎంపీడీవో రాజేందర ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల హమీద్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి పేద బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసేటటువంటి క్రమంలో ప్రతి పేదవాడి కళ అయిన సొంతింటి కలను పరిపూర్ణం చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి దాని లబ్ధిదారులకు పూర్తి చెల్లింపులు చెల్లించి గృహప్రవేశాలు సాగుతున్న తరుణంలో పట గురువారం దేశాయిపేట గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశలు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఇంచార్జ్ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, హౌసింగ్ ఏఈ భవ్య, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### దశదినకర్మలో పాల్గొన్న

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి

**గంభీరావుపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):** గురువారం రోజునభారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుర్రం నాగరాజు అమ్మగారు గౌరమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గోపి మండల నాయకులు అధ్యక్షులు రమేశ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, సర్పంచ్ సుకన్య దేవయ్య నాయకులు పత్తి స్వామి సుధాకర్ డాక్టర్ సత్యనారాయణ రాజిరెడ్డి, సర్వోత్తమ్ దేవేందర్ గౌడ్ రవీందర్ నాయక్ దేవేందర్ నాయక్ రాజిరెడ్డి భాస్కర్ నాయక్ పుల్య నాయక్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ నరేష్ నవీన్ దేవరాజు నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నల చెంతకు విద్యుత్ సేవలు..

## పొలం బాటలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పర్యటన

- **వేలాడుతున్న వైర్లు, ఒరిగిన స్తంభాలకు తక్షణ మోక్షం.. అధికారుల సమక్షంలో రైతుల సమస్యల పరిశీలన***
- **కొత్త విద్యుత్ కనెక్షన్లకు సువర్ణ అవకాశం: మీ-సేవలో రూ. 4000 చెల్లిస్తే చాలు: పుల్కం రాజు***



**వేములవాడ,ఏప్రిల్,9:ప్రజాజ్యోతి**

రైతాంగానికి సాగు నీరు అందించడంలో కీలకమైన విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలను తొలగించి, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) 'పొలం బాట' కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు 15వ వార్డు పరిధిలోని లాలపల్లి వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించారు. విద్యుత్ శాఖ ఏఈ సిద్ధార్థతో కలిసి ఆయన స్వయంగా పొలాల వెంట తిరుగుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా సాగు భూముల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడం, ఒరిగిన స్తంభాలను నిటారుగా నాటడం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి పనులను సిబ్బంది తక్షణమే చేపడుతున్నట్లు చైర్మన్ ఈ సందర్భంగా వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ లైన్ క్లియరెన్స్ పనులు చేపట్టడం వల్ల రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అదేవిధంగా, ఇంటికి సంబంధించిన నూతన విద్యుత్ కనెక్షన్లు కావాల్సిన వారికీ ప్రభుత్వం కల్పిస్తున్న వెసులుబాటును చైర్మన్ గుర్తుచేశారు. కిలోమీటర్ పరిధిలో కొత్త కనెక్షన్లు పొందేందుకు మీసేవా కేంద్రాల్లో కేవలం 4,000 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులే నేరుగా తమ వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించడం పట్ల స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ 'పొలం బాట' కార్యక్రమం క్షేత్రస్థాయిలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేస్తోందని సంబంధిత అధికారులు వెల్లడించారు.



సైదాపూర్ మండలంలో

### ఘనంగా గ్రామ సంఘ భవనాలకు భూమి పూజ

**సైదాపూర్, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి)**

సైదాపూర్ మండల పరిధిలోని ఆరెపల్లి, పెర్కపల్లి మరియు రాయకల్ గ్రామాలలో గురువారం రోజున గ్రామ సంఘ (VO) భవన నిర్మాణ పనులకు అత్యంత వైభవంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. మహిళా స్వశక్తి సంఘాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఈ భవనాలకు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మహిళా సంఘాలు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఆర్థిక లావాదేవీలు మరియు శిక్షణ కార్యక్రమాల కోసం ఈ భవనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నిర్ణీత సమయంలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO), పంచాయతీ రాజ్ ఏఈ (PR AE), (APM), సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు (CC), గ్రామ సంఘ సహాయకులు (VOA), గ్రామ సంఘ అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా స్వశక్తి సంఘ సభ్యులు ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### న్యూరో ఎండోస్కోపీతో కొత్త జీవితం అందించిన

## మెడికవర్ హాస్పిటల్స్ హైదరాబాద్ వైద్యులు

**మెదడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన డాక్టర్ రమేష్ శిఘాకొల్లి**




**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 9( ప్రజా జ్యోతి )**

ఏళ్ల తరబడి మెదడు సమస్యతో బాధపడుతూ, పదే పదే శస్త్రచికిత్సలు చేయించుకున్నా ఉపశమనం పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కరీంనగర్‌కు చెందిన ఒక వ్యక్తికి అత్యాధునిక న్యూరో ఎండోస్కోపిక్ చికిత్స ద్వారా కొత్త జీవితం లభించింది. దాదాపు 10 సార్లు శస్త్రచికిత్సలు విఫలమైన తర్వాత కూడా పట్టు వదలని వైద్యులు, మెదడులోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం విశేషం.

కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ వ్యక్తి కొంతకాలంగా తీవ్రమైన తలనొప్పి, అతిగా నిద్రపోవడం, రోజువారీ పనులు చేసుకోలేకపోవడం, అలసట, అసహనం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. పలు ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించగా, ఆయనకు హైడ్రోసెఫాలస్ అనే మెదడు సంబంధిత సమస్య ఉన్నట్లు నిర్ధారించారు. మెదడులో సెరిబ్రో స్పైనల్ ఫ్లూయిడ్ (CSF) అధికంగా పేరుకుపోయి, మెదడుపై ఒత్తిడి పెరగడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది.

ఈ సమస్యను నియంత్రించడానికి గతంలో రోగికి అనేకసార్లు షంట్ సర్జరీలు నిర్వహించారు. సాధారణంగా షంట్ ద్వారా మెదడులో పేరుకుపోయిన ద్రవాన్ని శరీరంలోని ఇతర భాగాలకు మళ్లిస్తారు. అయితే ఈ రోగి విషయంలో షంట్ పదే పదే బ్లాక్ అవడం, ఇన్ఫెక్షన్లు రావడం, మళ్లీ మళ్లీ సర్జరీలు అవసరం కావడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. పదే పదే ఆపరేషన్లు చేయించుకోవడంతో రోగి మరియు కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

చివరి ప్రయత్నంగా వారు ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ శిఘాకొల్లిని సంప్రదించారు. రోగి పూర్తి వైద్య చరిత్ర, పాత శస్త్రచికిత్సల వివరాలు, స్కానింగ్ రిపోర్టులను పరిశీలించిన అనంతరం డాక్టర్ రమేష్ బృందం అత్యాధునిక న్యూరో ఎండోస్కోపీ విధానాన్ని ఉపయోగించి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించింది. ఈ విధానంలో ఎటువంటి బయటి ట్యూబులు లేదా షంట్లు ఉపయోగించకుండా, మెదడులో పేరుకుపోయిన ద్రవం సహజంగా ప్రవహించేలా ఒక కొత్త మార్గాన్ని సృష్టించారు. చిన్న రంధ్రం ద్వారా ఎండోస్కోప్ సహాయంతో నిర్వహించే ఈ మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ అత్యంత క్లిష్టమైనదైనా, వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడింది. గత నాలుగు నెలలుగా ఎటువంటి సమస్యలు లేకుండా ఆయన సాధారణ జీవితం గడుపుతున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ శిఘాకొల్లి మాట్లాడుతూ, "హైడ్రోసెఫాలస్ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం వల్ల రోగులు ఆలస్యంగా వస్తుంటారు. చాలామంది షంట్ సర్జరీలపైనే ఆధారపడుతుంటారు. కానీ ఇప్పుడు న్యూరో ఎండోస్కోపీ వంటి ఆధునిక పద్ధతుల ద్వారా బయటి పరికరాలు లేకుండానే శాశ్వత పరిష్కారం అందించవచ్చు. పదే పదే సర్జరీలు చేయించుకుని ఆశ కోల్పోయిన ఈ రోగి తిరిగి ఆరోగ్యంగా మారడం మాకు ఎంతో ఆనందంగా ఉంది," అని తెలిపారు.

పదే పదే శస్త్రచికిత్సలు చేయించుకుని ఆశలు కోల్పోయిన ఒక కుటుంబానికి ఈ చికిత్స కొత్త వెలుగును నింపింది. నరాల సంబంధిత లక్షణాలను ముందుగానే గుర్తించి, నిపుణులైన వైద్యులను సంప్రదిస్తే ఇలాంటి సంక్లిష్ట సమస్యల నుండి త్వరగా బయటపడవచ్చని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

**ముర్రాపూర్ లో విద్యుత్ సమస్యలకు పరిష్కారం –**

### కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**ముస్తాబాద్, ఏప్రిల్ 9( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ముర్రాపూర్ గ్రామంలో 25 కేవీఏ సామర్థ్యం గల నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడం లక్ష్యంగా అధికారులు ఈ ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటివరకు తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయం వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ ఏర్పాటు వల్ల గణనీయమైన ఉపశమనం లభించనుంది. కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కావడంతో గ్రామ రైతులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఏఈ విష్ణు తేజ, లైన్మెన్‌లు, హెల్పర్లు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో వ్యవసాయ పనులు మరింత సజావుగా సాగుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### అంగన్వాడి కేంద్రంలో అన్నప్రసన్న కార్యక్రమం

**మామిండ్ల అమ ర్శలక్ష్మీరాజం 26వవార్డుకౌన్సిలర్**




**వేములవాడ,ఏప్రిల్,9:ప్రజాజ్యోతి**

వేములవాడ పట్టణంలో 26 వార్డు 27వ వార్డు కౌన్సిలర్ ల ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం లో అన్నప్రాసన కార్యక్రమం మరియు శ్రీమంతము చేసినారు కౌన్సిలర్ మామిళ్ల అమర్శ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించి వారికి పౌష్టికారము అందజేయవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నది ఈనాడు పిల్లలే రేపటి భారత పౌరులు వారు ఆరోగ్యంగానే ఉంటేనే ఏదైనా సాధ్యమవుతుంది అందు గురించి ప్రభుత్వం వారు కోడిగుడ్డు పాలు బాలామృతము భోజనము అందిస్తున్నారు దానిని అందరూ వినియోగించుకోవాలి దానివల్ల మనవార్డులో చదువుతోపాటు ఆరోగ్యం కూడా కలుగుతుంది అమర్శతోపాటు 27 వార్డు కౌన్సిలర్ రేగుల రేణుక పాల్గొని మన రెండు వార్డుల ప్రజలు మీకు ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయండి మేము మున్సిపల్ సమావేశంలో చర్చించి పరిష్కరిస్తాము ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆయమ్మ మరియు ఆశా వర్కర్లు కవిత మంజుల వార్డు ప్రజలు పద్మ రేవతి వార్డు మహిళా పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

### కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ఆసుపత్రిలో సేవలు




**పెద్దపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి;**కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సేవలు అందిస్తున్నారని పెద్దపల్లి బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మెన్ కొండి సతీష్ అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా వైద్యవిభాగంలో రాష్ట్ర ప్రభత్వుం ప్రకటించిన

నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న సందర్భంగా డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్‌ను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కొండి సతీష్ మాట్లాడుతూ, పేద రోగులను దృష్టిలో ఉంచుకొని వారికి ఆర్థిక భారం లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నారని జిల్లా ఆసుపత్రి వైద్యబృందాన్ని అభినందించారు. అన్ని విభాగాల్లో మెజర్ శస్త్రచికిత్సలు, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ "వైద్యో నారాయణో హరి" అనే నానుడికి నిదర్శనంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. సాధారణంగా హైదరాబాద్‌లో జరిగే శస్త్రచికిత్సలను సైతం జిల్లా కేంద్రంలోనే విజయవంతంగా నిర్వహించటం గొప్ప విషయమన్నారు.








# ముద్దసాని ఆశయాలను కొనసాగిస్తాం

- వచ్చే 15వ వర్ధంతి నాటికి జమ్మికుంటలో విగ్రహం
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు*

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి )** రైతుల కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి నిరంతరం కృషి చేశారని, ఆయన ఆశయాలను సదా కొనసాగిస్తామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న 15వ వర్ధంతి కార్యక్రమం రోజున జమ్మికుంటలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి పదివేల మందితో సభ నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

మాజీ మంత్రి, దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి 14వపురస్కరించుకొని మానకొండూరు మండలం సదాశివ పల్లి జంక్షన్ లో నెలకొల్పిన ఆయన వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆయన కాంస్య విగ్రహాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ఆవిష్కరించారు. సర్దార్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అలుగునూరులోని శ్రీ లక్ష్మీ నరసింహ కన్వెన్షన్ లో నిర్వహించిన ముద్దసాని దామోదర్ రెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు.

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ పేద ప్రజలు, కార్యకర్తల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నదామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఎప్పుడో ఏర్పాటు చేయాల్సి ఉండేదని, అనివార్య కారణాలవల్ల కార్యరూపం దాల్చలేదన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నాయకత్వం వహించిన దామోదర్ రెడ్డి ఎంతోమంది నాయకులను తీర్చిదిద్దారని అన్నారు. తనతో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి లను ఎమ్మెల్యేలను చేసిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. దామోదర్ రెడ్డి వల్లనే తాను ఈ స్థాయికి వచ్చానని విజయ రమణారావు సగర్వంగా చెప్పారు. ప్రజలతో, పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎలా ఉండాలో, వారికి దగ్గరగా ఉండి ఎలా పనులు చేయాలో దామోదర్ రెడ్డిని చూసి నేర్చుకున్నానని తెలిపారు. మా సోదరుడు చనిపోతే తమకు దగ్గరుండి పని చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ప్రతిపక్ష హోదాలో ఉన్నటువంటి ఏకైక ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డి అని, 1994లో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. నిరంతరం ఆయన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, రైతుల కోసం కృషి చేశారని అన్నారు. కమలాపూర్ నియోజకవర్గంలో ఒక్క మడి కూడా ఎండకుండా కాలువ ద్వారా నిరంతరం నీళ్లు పారించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆనాడు గ్రామాల్లో నక్సలైట్ల ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో చాలామంది యువకులు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఎన్కౌంటర్ల పాలు కాకుండా, పోలీసు దెబ్బలు తినకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. తనను నమ్ముకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు న్యాయం చేశారని అన్నారు. ఆయన ఒక్క పిలుపు ఇస్తే పదివేల మంది కార్యకర్తలు ఒక చోటికి చేరేవారన్నారు. కమలాపూర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా తయారు చేశారని,ఇప్పటికీ ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదని అన్నారు. రెండు దశాబ్దాల పాటు వరుస విజయాలతో దూసుకుపోయిన దామోదర్ రెడ్డి,2004 ఎన్నికల్లో అనారోగ్య కారణాల వల్లనే ఆయన ఓటమి చెందారని తెలిపారు. దామోదర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన గురించి తలవని ఊరు, మనిషి లేదని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని విజయ రమణారావు పిలుపునిచ్చారు.

**పేద ప్రజల పక్షపాతి దామోదర్ రెడ్డి***

రెండు దశాబ్దాల పాటు సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన ముద్దసాని దామోదర్ రెడ్డి పేద ప్రజల పక్షపాతి అని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ముద్దసానిది మా పక్క ఊరే కావడంతో ఆయన వద్దకు ఏ పనికి వెళ్లినా కూడా కాదనకుండా చేశారని గుర్తు చేశారు. ఆయన ఫోను తీశాడు అంటే ఆ పని కచ్చితంగా కావాల్సిందేనని అన్నారు. ఆయనను నమ్ముకున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఎంతో సేవ చేశాడని గుర్తు చేశారు. దేవాలయాల్లోకి దళితులను రానివ్వ లేని రోజుల్లో ఇల్లందకుంట దేవస్థానానికి దళితుడిని చైర్మన్ చేసిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. తన కుటుంబ సభ్యులు వ్యతిరేకించినా కూడా ఒక దళితురాలిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారని అన్నారు. దామోదర్ రెడ్డి విగ్రహాన్నిదామోదర్ రెడ్డి నాయకత్వం ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిందని, ఆయన నాయకత్వంలో పలువురు ఎమ్మెల్యేలుగా, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యారని అన్నారు. దామన్న అడుగుజాడల్లో నడుస్తున్న ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడతామని సత్యనారాయణ స్పష్టం చేశారు.

## కరీంనగర్ జిల్లాను శాసించిన ఏకైక నాయకుడు దామోదర్ రెడ్డి అని,

ఆ నాయకుని వర్ధంతిని మనం జరుపుకోవడం సంతోషకరమన్నారు. ముద్దసానికి కృతజ్ఞతగా సదాశివపల్లిలో విగ్రహాన్ని నెలకొల్పామని కవ్వం పల్లి వివరించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కూడలిని మంచి ఐలాండ్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కె శ్రీనివాస్,పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతుపల్లి ఎల్లయ్య, హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితెల ప్రణవ్ బాబు, దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముద్దసాని పురుషోత్తం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కొత్తూరి జగన్ గౌడ్, వాసాల రమేష్, డాక్టర్ పి. రవీందర్ రావు, కర్రు నాగయ్య, మాదాడి శ్రీనివాస్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, తగ్గు దామోదర్,ఆకుల నరసయ్య, మినుపాల ప్రకాష్ రావు, అక్కపాక తిరుపతి, కొత్త తిరుపతిరెడ్డి, కందుల ఆది రెడ్డి, చందా గాంధీ, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఊకంటి మధుకర్, పడాల అజయ్, పొనగంటి మల్లయ్య, కట్టంగూరి శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి, రఘు, కార్పొరేటర్ నందిని, బండారి రమేష్, గోపు మల్లారెడ్డి, రవి యాదవ్, కంది అశోక రెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి,మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, నోముల అనిల్, రవీంద్ర చారి, తాళ్లపల్లి సంపత్ గౌడ్ జావా శ్రీనివాసరెడ్డి, ముసుకు ఉపేందర్ రెడ్డి, గోపగోని బసవాగౌడ్, ముఖ్యసా రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



**గంభీరావుపేట ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి);** ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలోకెరీర్ గైడెన్స్ సెల్ఆధ్వర్యంలోనిర్వహించిన మెగా జాబ్ మేళాలో 50 మంది విద్యార్థులు ఇంటర్వ్యూల హాజరు కాగా 15 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, తెలిపారు..

గురువారం డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో క్వ్యాస్ కార్ప్, అపోలో హాస్పిటల్, ముత్తూట్ ఫైనాన్స్, టీంలీజ్ తదితర కంపెనీల ప్రతినిధులు మరియు మ్యాజిక్ బస్ ప్రతినిధులు రమేష్,నరేష్ పాల్గొన్నారు. వివిధ కంపెనీలకు ఎన్నికైన 15 మంది విద్యార్థులకు గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి చేతుల మీదుగా అంద చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, పాక ధర్మపురి, వి. వాణి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొన్నారు.